31

# సిలువ వలన పరిశుద్ధపరచబడుట

## 1 కొరింథీయులకు 1:26-31

*"ఆయినను ఇప్పుడు పాపమునుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము; దాని అంతము నిత్యజీవము" (రోమీయులకు 6:22).*

పాపులను రక్షించుటకు మరియు శిష్యులను తయారు చేయుటకు క్రైస్తవులు జీవించుచున్నారు (మత్తయి 28:18-20). ఎలాగైనా సువార్త పని, ఒకప్పుడు "లోపల' ' ఇప్పుడు "బయట" ఉన్నది. "తాను తప్పిపోయున్నానని ఎరుగని ఒకనిని రక్షించుటకు ఎందుకు ప్రయత్నించాలి?" అని కొందరు ఇప్పుడు చెప్పుదురు.

### సమర్పణ

పరిశుద్ధపరచబడుట అనునది ఎప్పుడు "లోపల" ఉండలేదు. మనలో చాలామందికి అది అంటే ఏమిటోకూడా తెలియదు. "పరిశుద్ధపరచబడుట" అనగా క్లుప్తముగా, దేవుని యొక్క ప్రయోజనము కొరకు "వేరుపరచబడిన, సమర్పించబడిన" అని అర్థము. మతమునందు, దాని అర్థము "పరిశద్ధుమైన" అని. "... నేను పరిశుద్ధుడనైయున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని" పేతురు చెప్పియున్నాడు (1 పేతురు 1:15, 16). నీతి లేకుండా మనము మంచివారముగా ఉండవచ్చును (మత్తయి 6:1-18), కాని మంచివారముగా ఉండకుండా నీతిమంతులముగా ఉండలేము. పాపులు రక్షింపబడవలయును మరియు రక్షింపబడినవారు పరిశుద్ధపరచబడవలయును.

క్రైస్తవులు రక్షింపబడినవారు (అదే రక్షణ). క్రైస్తవులు రక్షింపబడుచున్నారు (అదే పరిశుద్ధ పరచబడటం). క్రైస్తవులు రక్షింపబడుదురు (అదే మహిమపరచబడడం). రక్షింపబడినవారు తిరిగి రక్షింపబడనవసరంలేదు, కాని పరిశుద్ధపర్చబడవలయును. రక్షింపబడనివారిని దేవుడు పరిశుద్ధపరచడు.

క్రీస్తునందు మనము కలిగిన స్థానమునుబట్టి మనము రక్షణ కలిగియున్నాము. పవిత్రపరచబడుట, ఎలాగైనా, ఒక కొనసాగే పద్ధతి. దేవునికి విధేయులగుట అను కార్యము ద్వారా రక్షణ వచ్చును; పరిశుద్ధపరచబడుట కొరకు ఒక జీవిత కాలమును తీసుకొనును. పౌలు యిలా వ్రాసాడు, "మనమందరము ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపచేయుచు, మహిమనుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మ చేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము"

(2 కొరింథీయులకు 3:18; NKJV).

రక్షింపబడడం, పరిశుద్ధపరచబడడం మరియు మహిమపరచబడడం అను విషయములను గందరగోళ పరచకుండ అర్థము చేసుకొందాం. భావములలో ఆలోచించుకొనుటకు మనము నేర్చుకొనవలయును. ఈ మూడు సత్యములను విశ్రమము చేయుటవలన మతపరమైన అవ్యవస్థితం వచ్చుచున్నది. రక్షణ అనునది తొలిగా వచ్చిన ఆకస్మిక పరిణామం కాదు, దీనిని అనుసరించిన దీర్ఘకాలిక జడత్వం కాదు.

## విశ్వాసము, పరిపూర్ణత కాదు

పరిపూర్ణుడు కాకుండా ఒకడు ఒక క్రైస్తవుడుగా ఉండగలడా? అవును, ఎందుకనగా ఏ క్రైస్తవుడు పరిపూర్ణుడు కాదు. “నేను ప్రయత్నించాను మరియు విఫలమైనాను, గనుక నేను విడిచి వెళ్ళుతున్నాను” అని ప్రజలు చెప్పుదురు. భావాలను అపార్థము చేసుకొనుట వలన అతి వాదములు వచ్చుచున్నవి. “ఒకసారి రక్షింపబడి, ఎప్పటికి రక్షింపబడదుము” అన్నది తప్పు! “ఒక సారి రక్షింపబడితే, ఎప్పటికీ రక్షింపబడము” అనునది కూడా తప్పు! వారు రక్షింపబడినవారని క్రైస్తవులు తెలుసుకొనవలెను (1 యోహాను 5:11–13). మనము పరిపూర్ణులము కాలేము; కావున, మనము విశ్వాసము చేత రక్షింపబడవలయును. మనము పరిపూర్ణులము కాలేము; కాని దినానికి ఒక సారైనా మనము నమ్మకంగా ఉండగలము (రోమీయులకు 3:10, 23). విశ్వాసము ప్రేమచేత పనిచేస్తున్నది! (చూడు హెబ్రీయులకు 11.) మనలను మనమే రక్షించుకొనలేము, గనుక మనలను రక్షించుటకు యేసునందు నమ్మకముంచవలయును. మన విశ్వాసము మనలను రక్షించదు; విశ్వాసమునకు కర్త (యేసు) మనలను రక్షించును.

## ప్రతి దినము వెలుగులో నడచుట

పరిశుద్ధులు వెలుగులో నడుచుచున్నప్పటికి పాపము చేయుదురు. 1 యోహాను 1:7–2:3ను చదువుము. క్రీస్తు యొక్క రక్తము మనలను రక్షించెను; ఆయన యొక్క “నిబంధన రక్తము” కూడా మనలను పరిశుద్ధపరచును (హెబ్రీయులకు 10:29బి). పరిశుద్ధులు పాపములనుండి యెడతెగక కడగబడుచున్నారు మరియు పరిశుద్ధపరచబడుటలో ఎదుగుచున్నారు.

ఒక ధర్మశాస్త్ర పద్ధతి మోషేకు ఇవ్వబడినది; పరిశుద్ధులు ఇప్పుడు ఒక విశ్వాస పద్ధతిలో జీవించుచున్నారు. భూమిమీద మిక్కిలి అభ్యాససిద్ధమైన విషయము విశ్వాసము. మనము విశ్వాసమువలన నడుచుచున్నాము (పరిపూర్ణత కాదు; 2 కొరింథీయులకు 5:7). “నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించును” (చూడు హబక్కుకు 2:4; రోమీయులకు 1:17బి; గలతీయులకు 3:11బి; హెబ్రీయులకు 10:38ఎ). మనము ఆగి మరియు దేవుడే లేఖనములలో ప్రకటించినవాటిని ప్రత్యేక గమనానికి తీసుకొందాము!

సమస్యలతో ఉన్నా “కొరింథీలోనున్న దేవుని సంఘము” పరిశుద్ధపరచబడినది

(1 కొరింథీయులకు 1:2). చెడిపోయిన పాపులవలె, వారు మారుమనస్సు పొందారు మరియు వారి పాపములు కడుగబడినవి (1 కొరింథీయులకు 6:9–11). వారు వెనువెంటనే "పరిశుద్ధపరచబడ్డారు" మరియు అప్పుడు వారు పరిశుద్ధపరచబడుటలో ప్రతి దినము ఎదుగుటకు ప్రారంభించినారు.

దేవుడు (యోహాను 10:36; 1 థెస్సలొనీకయులకు 5:23) మరియు క్రీస్తు (1 కొరింథీయులకు 1:30; హెబ్రీయులకు 2:11) పరిశుద్ధపరచుదురు. క్రీస్తు యొక్క దైవికమైన బలి, అన్ని కాలములకు ఒక్కేసారి అర్పించబడినది, అదే పరిశుద్ధపరచబడుటకు పునాది (హెబ్రీయులకు 10:10, 14, 16–24, 29; చూడు హెబ్రీయులకు 7–9). సత్యము (యోహాను 17:17, 19), "దేవుని వాక్యము మరియు ప్రార్థన" (1 తిమోతి 4:5), మరియు పరిశుద్ధాత్మ (రోమీయులకు 15:16; 1 పేతురు 1:2) పరిశుద్ధపరచును. వీటన్నిటికి తోడుగా, విశ్వాసము పరిశుద్ధపరచును (అపొస్తలులు కార్యములు 26:18).

ముగింపు ఏమిటి? యేసు కొరింథీయులను రక్షించినది వారు ఎలాగున్నారో అలాగే వదలిపెట్టుటకొరకు కాదు. పరిశుద్ధులు ఖచ్చితముగా మారుమనస్సునందు జీవించవలయును. వారు "పరిపూర్ణ దేవదూతలంతటి" వారు కాకపోయినప్పటికి దేవుని పిల్లలు "పరిశుద్ధులు." క్రైస్తవులు పరిశుద్ధపరచుటయందు పెరుగుచుందురు.

## శిష్యత్వం

పరిశుద్ధపరచబడుటయనగా, నేర్చుకొంటూ మరియు క్రీస్తును పోలియుండుటకు పెరగడం శిష్యత్వం. మనము క్రీస్తు మనస్సును కలిగియుండాలి (ఫిలిప్పీయులకు 2:5–11), ప్రతి దినము మన శరీరములను సరిగా క్రమపరచుకోవాలి (1 కొరింథీయులకు 9:23–27), మరియు పాత వాటిని విడచి మరియు క్రొత్త వాటిని ధరించుకోవాలి (2 కొరింథీయులకు 5:17; ఎఫెసీయులకు 4:22–24). మనము యేసు కృపయందు మరియు జ్ఞానమందు పెరుగుచున్నాము (2 పేతురు 3:18). మనం ఎదుగుట ద్వారా, యేసు మనలో ఏర్పడుచున్నాడు (గలతీయులకు 4:19). ప్రతి ఆలోచన ఆయనకు లోబడును (2 కొరింథీయులకు 10:5).

అక్కడ సన్యాసులు లేరు. దేవుడు ఆయన సంఘమును పరిశుద్ధులతో ఏర్పరిచాడు. ఏ ఒక్కరు కూడా ఒంటరిగా ఒక "ఆత్మ సంబంధమైన మహాపురుషులు" కాలేరు. మనము "ఒకరినొకరు ప్రేమతో మరియు సత్క్రియలతో పురికొల్పుకొందుము" (హెబ్రీయులకు 10:24). మనమందరము ఆ శరీములోని భాగములం. అందులో "ఒంటరి సైనికుడు" లేడు. మనము వేరు పరచబడకూడదు – ఆయన శరీరమువలే సేవ చేయవలెను. మనలను మనము ఉపేక్షించుకొని మరియు ప్రతిదినము మన సిలువ నెత్తుకొనవలెను (లూకా 9:23–26).

ఇరువదోవ శతాబ్దపు తత్వవేత Reinhold Niebuhr యిలా వ్రాసాడు:

> మన జీవిత కాలములో విలువైన దేనినీ మనం చేయలేము; కావున మనం నిరీక్షణతో

రక్షించబడాలి. చరిత్రలో దగ్గరగా ఉన్న సందర్భమేదియు సంపూర్ణ అర్థాన్ని యివ్వలేదు ... కావున మనం విశ్వాసము మూలముగా రక్షింపబడాలి. మనం చేయునదేదియు, ఎంతటి సుగుణం కలిగినదైనా, ఒంటరిగా సాధించలేం; కావున మనం ప్రేమవలన రక్షింపబడ్డాం.[1]

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]Reinhold Niebuhr, *The Irony of American History* (New York: Charles Scribner's Sons, 1952), 63.